ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను ఆన్ లైన్‌లో నమోదు చేయాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్

2 లో




నేటి దినపత్రిక
# సూర్య
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం । 13 । మార్చి । 2024 । పేజీలు : 10





# నాణ్యమైన పౌష్టికాహారం అందించడం సంతోషకరం

5 లో

రక్తహీనత లేని.. మండలంగా తీర్చి దిద్దాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



# ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకుందాం

2 లో

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో కలెక్టర్ భవేష్ మిశ్రా

హెరిటేజ్ వాక్‌ను జండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

# తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా దేవాలయాల అభివృద్ధి

గత ప్రభుత్వం మాదిరిగా మాటల్లో కాకుండా చేతుల్లో చూపిస్తాం

భద్రకాళి దేవస్థానం అభివృద్ధి పనులను ఆగమ శాస్త్ర ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి

30 కోట్ల రూపాయలతో దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తున్నాం

కళాక్షేత్ర పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలి

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కాళోజీ కళాక్షేత్ర, భద్రకాళి దేవస్థాన అభివృద్ధి పై సమీక్షించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క , ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 12, మేజర్ న్యూస్ : తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వరంగల్ జిల్లా ఇన్చార్జ్ , రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ కాళోజి కళా క్షేత్రం పనుల పురోగతి, భద్రకాళి దేవస్థానం అభివృద్ధి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సచివాలయంలో దేవాదాయ , ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే మిగతా 2లో..

## ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను ఆన్ లైన్‌లో నమోదు చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్




హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 12, మేజర్ న్యూస్: ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం నుండి సంయుక్త ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లతో రానున్న పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ ఏఆర్వో వద్ద ఆ అసెంబ్లీ నియోజకవర్గ మొత్తం ఓటర్ల జాబితా ఉండాలని, అదేవిధంగా ఇతర అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల సమాచారం ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వివరాలు ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈవీఎంల ర్యాండమైజేషన్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సమాచారం, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమాచారం పంపాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, డీపీవో లక్ష్మీరమాకాంత్, డీసీవో సత్యనారాయణ రెడ్డి, డిఈవో డాక్టర్ అబ్దుల్ హై, హనుమకొండ, పరకాల తహసీల్దార్లు విజయ్ కుమార్, భాస్కర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, నాయబ్ తహసీల్దార్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా దేవాలయాల అభివృద్ధి



మొదటి పేజీ తరువాయి..

నాయిని రాజేందర్‌లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తామన్నారు. చారిత్రాత్మక భద్రకాళి దేవస్థానం అభివృద్ధి పనులను ఆగమ శాస్త్ర ప్రకారం నిర్మాణాలను చేపట్టాలని ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. 30 కోట్ల రూపాయలతో దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఇందులో 20 కోట్ల రూపాయలను ఎస్డిఎఫ్ క్రింద 10 కోట్ల రూపాయలను కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా ) సమకూరుస్తుందని చెప్పారు. తొమ్మిది అంతస్తుల రాజ గోపురం నిర్మిస్తున్నామని మాడ వీధుల నిర్మాణంతో పాటు ఆలయం చుట్టూ రాతి బేస్మెంట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భావజాలాన్ని వ్యాపింప చేసేందుకు కృషి చేసిన కాళోజి నారాయణ రావు కళా క్షేత్ర పనులను రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ నిణ్యతా ప్రమాణాలను కూడా తనిఖీ చేయాలని , జరిగిన పనుల కంటే ఎక్కువ మొత్తంలో కాంట్రాక్టర్ల కు నిధులు విడుదల పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీ నిధులను వీలైంత తొందరగా రిలీజ్ చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. హైదరాబాద్ తరువాత అతి పెద్ద నగరం వరంగల్ కాబట్టి పనులను పెండింగ్‌లో పెట్టకుండా అభివృద్ధికి ఎలాంటి ఆటంకం కలగకుండా పనులు , నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి దాన కిశోర్, దేవాదాయ శాఖ కమిషనర్ వి. అనిల్ కుమార్, హ నుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాదులకు ఉచిత కంటి వైద్య శిబిరం

వరంగల్ లీగల్: మార్చి 12: మేజర్ న్యూస్ (సూర్య) ఉమ్మడి వరంగల్ జిల్లా న్యాయవాదులకు హనుమకొండ, వరంగల్ జిల్లాల బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో వరంగల్ కు చెందిన దర్శన్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కోక రాధాదేవి, ఎం కృష్ణమూర్తిలు మంగళవారం ఇక్కడి హనుమకొండ బార్ అసోసియేషన్‌లో మంగళవారం ప్రారంభించారు. పలువురు న్యాయవాదులు ఉచిత కంటి వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి సహకారం అందించిన వరంగల్ కు చెందిన దర్శన్ కంటి ఆసుపత్రి వైద్యులను, యజమాన్యాన్ని ఇరు జిల్లాల బార్ అసోసియేషన్‌ల అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ల అధ్యక్షులు ఎలుకుర్తి ఆనంద్ మోహన్, వై శ్యామ్ సుందర్ రెడ్డి, హనుమకొండ స్పోర్ట్స్ కల్చరల్ కార్యదర్శి మంద విజేందర్ పటేల్, పాల్గొన్నారు.



# ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకుందాం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి (రేగొండ) మార్చి 12 మేజర్ న్యూస్: ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు.ఆజాదిక అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేగొండ, మండలం పాండవుల గుట్ట వద్ద నిర్వహించిన జియో హెరిటేజ్ అవగాహన సదస్సులో పాల్గొని, హెరిటేజ్ వాక్ ను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం అందరి బాధ్యతని మన వారసత్వ సంపదను, ఇతర వనరులను కాపాడడానికి జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పనిచేస్తుందని చెప్పారు. స్వాతంత్ర్యానికి ముందుగానే 174 సంవత్సరాల క్రితం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థ ఏర్పడిందన్నారు. పురాతన వారసత్వ ప్రదేశాలు గుర్తిస్తున్న క్రమంలో దేశంలో 90 ప్రాంతాలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించిందని అందులో మన జిల్లాలోని పాండవుల గుట్టను గుర్తించడం సంతోషకరమని అన్నారు. హిమాలయాల కంటే ముందుగానే మన పాండవుల గుట్ట ఏర్పడినట్లు చరిత్ర ఆధారాలు ఉన్నాయని తెలిపారు. చారిత్రక వారసత్వ సంపదను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని ప్రాచీన పాండవుల గుట్టను చూడడానికి చాలామంది ఇతర ప్రాంతాల నుండి వస్తారని దాని ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.పాండవుల గుట్ట లాంటి ప్రాంతాలలో జియో హెరిటేజ్ లాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతానికి గుర్తింపు లభించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాయని తెలిపారు.విద్యార్థులు ప్రాచీన వారసత్వ సంపద గురించి అవగాహన పెంపొందించుకుని,వాటిని కాపాడుకోవడం కోసం పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు.జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ భూవిజ్ఞాన వారసత్వ సంపదను సంరక్షించడానికి అనేక చట్టాలను రూపొందించుకుంటున్నామని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా భావితరాలకు మన ప్రాచీన వారసత్వ సంపద గూర్చి తెలిపేందుకు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం చేపట్టడం జరిగింద న్నారు.జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా 90 అతి ప్రాచీన ప్రాంతాలను గుర్తించిందని అందులో తెలంగాణ రాష్ట్రంలోని పాండవుల గుట్ట ఒకటని అన్నారు. విద్యార్థులు పాండవుల గుట్ట గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, రాబోవు రోజుల్లో సైంటిస్టులుగా ఎదిగి మన జిల్లాకు, రాష్ట్రానికి, తద్వారా దేశానికి సేవలు అందించాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే పాండవుల గుట్ట గొప్ప ప్రాముఖ్యత కలిగిన ప్రాంతమని 168.5 కోట్ల సంవత్సరాల క్రితం ఇసుక రేణువుల ద్వారా గుట్ట ఏర్పడిందని తెలిపారు. పాండవుల గుట్ట దేశంలోనే ఏకైక అద్భుతమైన ప్రాంతం అని 150 మీటర్ల ఎత్తుతో 3 నుండి 7 కిలోమీటర్ల పొడవు ఉత్తర, దక్షిణ ధృవాల వైపు ఏర్పడిందన్నారు. చరిత్ర ఆధారాల ప్రకారం పాండవుల గుట్టలో రాష్ట్రకూటులు, పాండవులు వచ్చి నివాసం ఉన్నట్లు చరిత్ర చెబుతుందని అన్నారు. ఇక్కడ ఉన్న రాక్ పెయింటింగ్ అద్భుతంగా అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. క్రీస్తు పూర్వం 10వేల సంవత్సరాల నుండి 5 వేల సంవత్సరాల వరకు ఉన్న ఆదిమానవుల




కాలం నాటి ప్రాచీన చిత్రాలు రేపటి భావి తరాలకు చూపెట్టడం కోసం జియో హెరిటేజ్ అవగాహన సదస్సు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇసుక రేణువుల ద్వారా ఏర్పడిన ప్రాంతం ఇది జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంతాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వసంత, ఎంపీపీ పున్నం లక్ష్మీ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సోదర భావంతో వేడుకలను నిర్వహించుకోవాలి

### కొత్తగూడ ఎస్ఐ దిలీప్

### మండల ముస్లిం కమిటీతో ప్రత్యేక సమావేశం

### ఈ నెల రోజులు నిర్వహించుకునే కార్యక్రమాలకు అనుమతులు తీసుకోవాలి

### ఎస్ఐ దిలీప్‌ను సన్మానించిన ముస్లిం కమిటీ సభ్యులు



కొత్తగూడ, మార్చి 12 (మేజర్ న్యూస్ (సూర్య): సోదర భావంతో వేడుకలను నిర్వహించుకోవాలని ఎస్సై దిలీప్ అన్నారు.మంగళవారం కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో మండల ముస్లీమ్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ముందుగా పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ మాట్లాడుతూ...రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్ధనలు, క్రమశిక్షణ పాటిస్తారని. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తోందన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని ఆనందంతో.. సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని నెల రోజుల పాటు రంజాన్ వేడుకలకు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎవరిని ఇబ్బంది కలిగించకుండా ఈ నెల రోజులు నిర్వహించుకునే కార్యక్రమాలకు అనుమతులు తీసుకోవాలన్నారు. అనంతరం కొత్తగూడ పోలీస్ స్టేషన్ కు బదిలీల్లో నూతనంగా విచ్చేసిన ఎస్సై దిలీప్ ను కొత్తగూడ మండల ముస్లీమ్ మైనారిటీ, మజీద్ ఏ అర్ఫాత్ కమిటి అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మనించి ఈసందర్భంగా అధ్యక్షులు అజ్మీర్ మాట్లాడుతూ...రంజాన్ వేడుకలను కుల మతాలకు అతీతంగా వేడుకలను నిర్వహించుకుంటారని భక్తి శ్రద్ధలతో నెల రోజుల పాటు జరిగే ఉపవాస దీక్షలలో సాయంత్రం దీక్ష విరమణ ఇఫ్తార్ విందులకు బేదాభిప్రాయం లేకుండా హిందూ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హిందు ముస్లిం అంతా కలసి వేడుకలను నిర్వహించుకొని అలై బలై ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో మత గురువు ముద్దసిర్,మజీద్ ముఖ్య సలహాదారులు వేంపల్లి యాకుబ్ పాషా, ఎక్స్ వార్డు సభ్యులు యాకుబ్, మౌలానా, యాకుబ్ పాషా,ఖాజా మియా,సర్వర్, ఆఫ్జల్,సద్దాం, అంజాద్, పాషా,అక్బర్ ఎజాజ్, కానిస్టేబుల్ లు కిషోర్, భరత్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



మహబూబాబాద్, టౌన్, మార్చి12, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ శాసనసభ్యులు డా.మురళి నాయక్మంగళవారం హైదరాబాద్ సెక్రటేరియట్ లో తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యం, వైద్య మరియు కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిసి. దామోదర రాజనర్సింహ ను కలసి మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రిలో ఉన్నా సమస్యలు పరిష్కారానికై జిజిహెచ్లో మెరుగైన సేవలను పొడిగింపు కోసం అయిదు డయాలసిస్ యూనిట్లు, జిజిహెచ్ కి పరికరాలు మరియు ఫర్నిచర్ సరఫరా, ఏర్పాటు చేయాలని, ఆరోగ్యశ్రీకి సంబంధించి పెండింగ్లో మొత్తం రూ. 98,25,760/- జిజిహెచ్ కు చెల్లింపులు మంజూరు చేయించాలని మంత్రికి పలు సమస్యలనుగురించి వివరించి, వీటిని త్వరగా పరిష్కరించేలా చూడమని కోరారు.

## ఇంటి పన్నులు సకాలంలో చెల్లించండి

### గ్రామ అభివృద్ధికి తోడ్పడండి: ఎంపీవో చేతన్ కుమార్ రెడ్డి




ఆత్మకూరు, మార్చి 12 : మండలం లోని అన్ని గ్రామాల్లో ఇంటి యజమానులు ఇల్లు, నల్లా పన్నులు సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడునందించాలని ఎంపీ ఓ చేతన్ కుమార్ రెడ్డి అన్నారు . మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో పన్ను ల వసూళ్ల పై సమీక్ష నిర్వహించారు. ఇంటి యజమానులు ఇంటి, నల్లా పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా రెండు నెలల క్రితమే నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేసిన మల్కపేట, నాగయ్యపల్లే పంచాయతీ కార్యదర్శులు టి శ్రీకాంత్, సునీల్ లను ఎంపిఓ శాలువా తో సన్మానించి అభినందించారు.

## ఎల్బిస్టేడియంకు బయలుదేరిన బిజెపి నాయకులు



ఖానాపూర్ మర్చి,12, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని బిజెపి బూత్ కమిటీల ఏర్పాటుకు విచేస్తున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో ఎల్బి స్టేడియంలో జరిగే బూత్ సమ్మేళనం కార్యక్ర మానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల భారతీ య జనతా పార్టీ శ్రేణులు, ఖానాపూర్ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి జల్లి మధు,మండల ఇన్చార్జి తాడుక అశోక్ గౌడ్,సీనియర్ నాయకులు గుదిపుడి రాధకృష్ణ,యక సాయన్న ,ఎర్ర కల్యాణి,శ్యామ్, పాపన్న, రాజేందర్, వెంకటేష్, లక్ష్మినారా యణ,తదితరులు పాల్గొన్నారు



# గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

### ఎం.పీ.డీవో ఎస్.కె సిలార్ సాహెబ్

తొర్రూర్ మార్చ్ 12. మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామంలో గ్రామీణ ప్రాంత కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని తొర్రూర్ ఎం.పీ.డీవో .సిలార్ సాహెబ్ అన్నారు. అమ్మాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎం.పీ.డీవో. పరిశీలించడం జరిగింది. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుపేద కూలీలు ప్రతిరోజు 272 రూపాయలు పడే విధంగా పనులు చేయాలని అన్నారు .ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు వారి వెంట సరియైన పనిముట్లు తెచ్చుకొని నిర్దేశించిన కొలతల ప్రకారం పారదర్శకతతో పనులు చేయాలని ఆయన తెలిపారు. పని ప్రదేశంలో వస్తున్న టువంటి కూలీల వివరాలను పరిశీలించడం జరిగింది .అనంతరం అమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించటం జరిగినది. లక్ష్యానికి అనుగుణంగా మొక్కల పెరుగుదల చేపట్టాలని ,వేసవిలో ఉదయం సాయంత్రం రెండు పూటలా మొక్కలకు నీళ్లు పోయాలని సూచించారు.





## జీరో కరెంటు బిల్లును ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఎల్లాయ గూడెం గ్రామంలో మంగళవారం జీరో కరెంటు బిల్లును కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పిన ప్రకారంగా ఎల్లాయ గూడెం గ్రామంలో జీరో కరెంట్ బిల్లును కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జినుకల కనకమల్లులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో మన గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పెద్దలు దొంతి మాధవరెడ్డి నిధులు కేటాయించి పనులు చేయిస్తారని అన్నారు.మరి కొన్ని రోజుల్లో గృహ లక్ష్మి పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి కార్యాచరణ మొదలవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మాజీ ఎంపిటిసి బిల్లా ఇంద్రసేనారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, యువ నాయకులు చిప్ప ఈశ్వర్, బాషబోయిన బిక్షపతి, బాషబోయిన వెంకటేశ్వర్లు, మహేందర్, మంచోజు వెంకన్న, లక్క విజేందర్, పానుగంటి కొమురయ్య, కర్రె కుమారస్వామి, చిప్ప విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# 2024 2025 మున్సిపల్ బడ్జెట్ ప్రవేశపెట్టిన చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య




## ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే, మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూర్ మార్చ్ 12 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం 2024 25 కు సంబంధించిన బడ్జెట్ చైర్మన్ రామచంద్రయ్య అధ్యక్షతన ముఖ్యఅతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల. యశస్విని రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేను కమిషనర్ పాలకవర్గం పూల బోకేతో స్వాగతించారు .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్. జిలుగు .సురేందర్ రెడ్డి, పాల్గొన్న సమావేశంలో 2024 25 సంవత్సరానికి సంబంధించి మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వ్యయాలకు సంబంధించిన నివేదికను సమావేశంలో మున్సిపల్ కమిషనర్, శాంతికుమార్ ప్రవేశపెట్టారు. ఈ నివేదికపై ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డుల వారీగా వచ్చే ఏడాది పాటు అభివృద్ధి పనులపై కూడా పాలకమండలిలో చర్చించారు. 39 కోట్ల 19 బడ్జెట్ను ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. మున్సిపాలిటీ నిధులను ప్రజలకు అవసరమయ్యే రీతిలో ఖర్చు అయ్యే విధంగా ప్రతి ఒక్క కౌన్సిలర్ కృషి చేయాలన్నారు. ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బంది కూడా తక్కువగా ఉండటం వల్ల శానిటైజేషన్ ,సిబ్బందిని పెంచుటకు గవర్నమెంట్ సిఫార్సు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో తోరూర్ ను ఆదర్శ



మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు, ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్. ఎన్నమనేని. శ్రీనివాసరావు, మున్సిపల్ ఏ.ఈ .రంజిత్, కౌన్సిలర్లు ,భూసాని .రాము, తోనం. రోజా, తూర్పాటి .సంగీతా రవి ,పేర్ల. యమునా జంపా ధరావత్ .సునీత జై సింగ్, నరకుటి. గజానంద్, దొంగరి. రేవతి శంకర్, కర్ణె. నాగజ్యోతి నాగరాజు, కొల్పుల. శంకర్ కో ఆప్షన్ సభ్యులు గుండాల. ఏకాంత నరసయ్య మహమ్మద్. జలీల్ ,జలకం. శ్రీనివాస్, అకౌంటెంట్, శ్రీనివాసరావు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

### నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మంగళవారం పరామర్శించారు. మండలంలోని బోజేర్వు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త శతాధిక వృద్ధుడు నూకల పెద్ద ఓదేలు మరణించగా విషయాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ అద్యక్షులు గోపాల్ నాయక్ స్వగృహానికి చేరుకొని మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ మృత దేహానికి పూల మాల వేసినివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు నూకల సారయ్య, సూరయ్య, సమ్మయ్య, సోములులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, క్లస్టర్ భాద్యులు, మాజీ ఎంపిటిసి బిళ్ళ ఇంద్రసేనా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ సిద్దన రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, కుండె కుమారస్వామి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాదారపు బిక్షపతి, మాజీ ఉప సర్పంచ్ కుసుమ సతీశ్, పాపయ్య పేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంచ ప్రభాకర్, నాయకులు సాంబరాజు, బండి ఆగయ్య, సాయిలు, రాజు, రంజిత్, బండి కొమురయ్య, సంపత్, రమేష్, రవి, మహేందర్, మాలోత్ రమేష్, రమేష్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో బారులు తీరిన లబ్ధిదారులు




వెంకటాపురం నూగూరు మార్చి 12 సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండలం లో ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జీరో కరెంటు బిల్లు పథకం లబ్ధిదారులు బారులు తీరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తీసుకువచ్చిన కరెంట్ బిల్ పథక దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను దరఖాస్తు చేసుకునేందుకు ఎంపీడీవో కార్యాలయానికి తరలివచ్చి సంబంధిత శాఖ అధికారులకు అందజేస్తున్నారు. దరఖాస్తు చేసుకునేందుకు సంబంధించిన పత్రాలను అధికారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు ఎల్ సి ఇర్పా సత్యనారాయణ యు డి సి సుశీల కంప్యూటర్ ఆపరేటర్ దుష్యంతు యశోదా పాల్గొన్నారు.



## మహిళా సదస్సుకు తరలిన మహిళలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మహిళా సదస్సు కార్యక్రమానికి చెన్నారావు పేటలోని మహిళా సంఘాల ప్రతినిధులు మంగళవారం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోవిందరావు ఉదయం 6 గంటలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లైజనింగ్ ఆఫీసర్లుగా ఏపిఎం ముక్కెర ఈశ్వర్, సీసీ కట్టయ్యలు వ్యవహరించగా మండల సమైక్య అధ్యక్షురాలు కర్దూరి హైమ, లక్ష్మి, మమత, వివిధ గ్రామాల గ్రామ సంఘం ప్రతినిధులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సుజాత, మంజుల, శ్రీలత, వందమంది మహిళా ప్రతినిధులు రెండు బస్సులలో తరలిపోయారు. ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బస్సులకు ఎస్కార్ట్ గా కళ్యాణి, అరుణలను పంపడం జరిగింది.

## మండల పరిషత్‌లో ఎన్నికలపై అవగాహన సదస్సు

### చెన్నారావుపేట ఎంపీడీవో గోవిందరావు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల పై ఎంపీడీఓ గోవిందరావు అవగాహన సదస్సును నిర్వహించారు. మంగళవారం నెహ్రూ యువ కేంద్రీయ ఆధ్వర్యంలో డిస్టిక్ యూత్ ఆఫీసర్ చింతాల అన్వేష్ ఆదేశాల మేరకు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వేప్ ప్రోగ్రాం ఎన్నికల పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. నెహ్రూ యువ కేంద్రీయ యూత్ కోఆర్డినేటర్ జాటోత్ వినోద్ నాయక్, స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గోవిందరావులు మాట్లాడారు. ఓటు యొక్క ప్రాముఖ్యతను ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందన్నారు. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికి భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పిస్తున్నదన్నారు.ఓట్లు వేసిన అభ్యర్థులను ఓటర్లు అని పిలుస్తారని ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించడానికి ఓటు ఉపయోగపడుతుందన్నారు. డబ్బుకు, మధ్యానికి ఓటు అమ్ముకోకుండా ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో అరుణ, ఉపాధి హామీ ఈసి కిషోర్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పౌష్టికాహారం అందించడం సంతోషకరం

## రక్తహీనత లేని.. మండలంగా తీర్చి దిద్దాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఏటూరునాగారం మార్చ్ 12 (మేజర్ న్యూస్ సూర్య): అంగన్వాడి పిల్లలకు ఆరోగ్యవంతమైన నాణ్యమైన పౌష్టికాహారం అందించడం సంతోషకరమని,



రక్తహీనత లేని మండలంగా కన్నాయిగూడెం మండలాన్ని తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పోషణ పక్షంలో భాగంగా కన్నాయిగుడెం మండలము చింతగుడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లుల ఆరోగ్య పరిస్థితుల ను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో దొరికే సరైనా మంచి పోషకాహా రం తీసుకోవాలని సూచించారు. తల్లి గర్భం నుంచి మొదలుకొని బిడ్డకు రెండు సంత్సరాలు వచ్చేవరకు మంచి పోషాకాహరం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో కిచెన్ గార్డెన్ పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ పి. శ్రేజ ప్రి స్కూల్ పిల్లలకు సంబంధించిన పుస్తకాలను, మెటిరియలను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన చిరుధాన్యాల పదర్శనను కలెక్టర్ తిలకించారు. అనంతరం ఆరోగ్యవంతమైన పిల్లలకు ప్రశాంశపత్రలను కలెక్టర్ అందచేశారు. అనంతరం ఎంఆర్ సి బిల్డింగ్ లో మండల స్థాయి సమీక్ష సమావేశంనకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ పి. శ్రీజ హాజరయ్యారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ఆర్ డబ్లుఎస్, మిషన్ భగీరథ, పంచాయితి సెక్రటరీ, ఈజీఎస్, మెడికల్ అండ్ హెల్త్ సిబ్బందితొ మండలం లోని సమస్యల గురించి ఆరా తీశారు. రాబోయే కాలంలో త్రాగునీటి సరఫరా కొరత లేకుండా యాక్షన్ ప్లాన్ తయారు చేసు కోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల




సిబ్బంది సమన్వయంతొ పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన, ఆర్ డబ్లుఎస్ ఎస్ఈ మల్లేశం, సిడిపిఓ హేమలత, మండల ప్రత్యేకాధికారి ఏపిడి వెంకటనారా యణ, తహశీల్దార్ సలీం, ఎంపిడిఓ అనిత, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ ఇమ్మనుయెల్ ఏడబ్లుటి సుజాత, సాధన, రాణి, తదితరులు పాల్గొన్నారు.





## పెద్దగుట్టపై మైనింగ్ పనులు నిలిపివేయాలి

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్‌కు వినతి పత్రం



రాయపర్తి మార్చి 12 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కేశవపురం ఆరెగూడెం కొలనుపల్లి శివారులో గల పెద్దగుట్టపై అక్రమంగా మైనింగ్ త్రవ్వకాలు చేపడుతున్నారని ఇట్టి త్రవ్వకాలను వెంటనే నిలిపివేయాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ శ్రీనివాస్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మూనావత్ నరసింహ నాయక్ మాట్లాడుతూ మండలంలోని కేశవాపురం ఆరెగూడెం కొల్లంపల్లి శివారులో ఉన్న పెద్దగుట్టపై పర్యావరణాన్ని పాడు చేసే విధంగా మైనింగ్ పనులు చేపడుతున్నారని ఆరోపించారు ఆయా గ్రామాల్లో నివసించే గొల్ల కురుమలు పశువుల కాపరులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు గతంలో ఈ గుట్టపై గొర్లు పశువులు మేసేటివి అన్నారు ఇప్పుడు మైనింగ్ పని వల్ల గొర్లు పశువులు అటువైపుగా వెళ్లకపోవడమే కాకుండా వ్యవసాయ పొలాలు దెబ్బతింటున్నాయని ఇల్లు పగుళ్ళు ఏర్పడుతున్నాయని అన్నారు తక్షణమే అక్రమమైనింగ్ పనులు నిలిపివేసి ఆయా గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి జెడ్పిటిసి రంగు కుమార్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి కార్యదర్శి పూస మధు ఎండి నయీమ్ఎంపీటీసీలు బిల్లా రాధిక సుభాష్ రెడ్డి అయితే రామచందర్ మాజీ సర్పంచ్ గారి నరసయ్య చెవ్వ కాశీనాథం తదితరులు పాల్గొన్నారు



## పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్‌ను పరిశీలించిన అధికారులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మండలంలోని కోనాపురం గ్రామంలో రోడ్డు వెంట ఉన్న మిషన్ భగీరథ పైపు ధ్వంసం కావడంతో ఆ పైప్ లైన్ ను మిషన్ భగీరథ ఎస్ఈ రాములు, ఈఈ వెంకట్ రామ్ రెడ్డి లు మంగళవారం పరిశీలించారు. వెంటనే ధ్వంసమైన పైప్ లైన్ పనులను పునరుద్ధరించాలని సూచించారు. అనంతరం గ్రామపం చాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో వారు పాల్గొన్నారు. వేసవికాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ నర్సంపేట ఇన్చార్జి డిఈ, మిషన్ భగీరథ చెన్నారావుపేట ఇంట్రా ఏఈ మంగీలాల్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ రాధిక, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద వంగరలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆరుగురు ఎంపీటీసీలు



పెద్ద వంగర మార్చి 12 (మేజర్ న్యూస్ సూర్య): పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హను మాన్ల ఝాన్సీ రెడ్డి సీనియర్ నాయకులు సమక్షంలో పెద్ద వంగర మండల ఎంపీటీసీలు ఆరుగురు కాంగ్రెస్ లో చేరారు మండలంలోని అవతాపురం ఎంపీటీసీ బొమ్మరబోయిన కల్పన యాదవ్ పోచంపల్లి ఎంపీటీసీ భానోత్ విజయ గంట్లకుంట ఎంపీటీసీ ఈ రెడ్డి అనురాధ కొరిపెల్లి ఎంపిటిసి ఎర్ర సబితా బొమ్మకల్లు ఎంపీటీసీ బానోతు రవీందర్ నాయక్ చిన్న వంగర ఎంపిటిసి మెట్టు సౌజన్య ఈరోజు తెల్లవారుజామున కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# సభకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జరిగిన తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభకు తెలంగాణ ఉద్యమకారులు బయలుదేరి వెళ్లారు. చెన్నారావుపేట మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీవీరు,మండల అధ్యక్షులు ఉప్పునూతల లింగమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి మేడిద లక్ష్మారెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఉడుగుల సాంబయ్య,కోశాధికారి సింగారపు సునీల్ కుమార్, సహాయ కార్యదర్శి శీలం రాజు, నూకల ముత్తయ్య. బాలు, తదితరులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

# సోషల్ మీడియాకో ఆర్డినేటర్‌గా నాగేంద్రబాబు



మంగపేట, మార్చి 12, సూర్య (మేజర్ న్యూస్): నూతన తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా విభాగం లో భాగంగా ములుగు జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా మంగపేట మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన కర్రి నాగేంద్రబాబు ను ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమిస్తూ సోమవారం రాష్ట్ర కోఆర్డినేటర్ పట్టెం నవీన్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రి నాగేంద్ర బాబుకి శుభాకాంక్షలు తెలిపారు.

# వేములవాడలో ప్రత్యేక పూజలు నిర్వహించిన 'ముద్దసాని'




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): వేములవాడలో చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి-శారద దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఆశీర్వచన మండపం వద్ద వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## నేడు పరేడ్ గ్రౌండ్ లో మహిళ శక్తి భారీ బహిరంగ సభ జెండా ఊపి ప్రారంభించిన జడ్పీటీసీ చాడ సరిత



వేలేరు. మార్చి 12 సూర్య న్యూస్: మండల కేంద్రం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు వేలేరు నుండి మహిళ సంఘాల ఏపీవో సుధ ఆద్వర్యంలో హైదరాబాద్ లోని పరేడ్‌గ్రౌండ్స్ లో నిర్వహించబోయే మహలక్ష్మి, మహిళ శక్తి విధాన ఆవిష్కరణ కార్యక్రమానికి 2 బస్సులు బయలుదేరడానికి సిద్ధం చేసారు.ఇట్టి కార్యక్రమాన్ని వేలేరు జడ్పీటీసీ చాడ సరిత జెండా ఊపిప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మిప్రసన్న,వేలేరుగ్రామశాఖ అధ్యక్షులు కారంశ్రీనువాస్ రెడ్డి,జిల్లా నాయకులు రెడ్డి సంఘం అధ్యక్షులు పిన్నింటి తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ దండ బుచ్చిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సద్దాంహుస్సేన్, కార్యదర్శి రవి కుమార్, ఏఎన్ యం కనుకమ్మ,ఆశకార్యకర్త శోభ, పోలీసు సిబ్బంది తులసి,పద్మ, మండలంలోని అన్ని సంఘాల సి ఏ లు, మహిళ సంఘాల లీడర్లు, పోలు అశోక్ నిత్యానందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బాలికలు కష్టపడి చదివి మంచి పేరు తెచ్చుకోవాలి జడ్పీటిసి పాయం రమణ

వెంకటాపురం నూగూరు మార్చి 12 సూర్య మేజర్ న్యూస్ : బాలికలు కష్టపడి చదివి మంచి పేరు తెచ్చుకోవాలని జడ్పీటిసి పాయం రమణ అన్నారు. వెంకటాపురం మండలంలో కస్తూర్బా య్ పాఠశాలలను జడ్పీటిసి పాయం రమణ సందర్శించడం జరిగింది కస్తూర్బా య్ పాఠశాల నందు 21 మంది పదవ తరగతి బాలికలు ఉన్నారు ఈనెల 18 నుండి 31 వరకు జరిగే పదవ తరగతి పరీక్షల్లో ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని పరీక్షలు రాయటానికి అరగంట ముందుగానే వెళ్లాలని పిల్లలకు చెప్పడం జరిగింది 21 మంది పిల్లలకు పరీక్ష రాయటానికి అవసరమైన ఫ్యాడ్ రెండు పెన్నులు స్కేలు పెన్సిల్ ఎరేజర్ అందజేయడం జరిగింది బాలికలతోమాట్లాడి సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యతోనే అనే సమాజంలో మార్పు సాధ్యమని, బాలికలు కష్టపడి చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు.



# సీసీ కెమెరాలు కాదు ట్యాబ్ లు ఇవ్వండి జిల్లా కేంద్రంలో అంగన్వాడీల భారీ ర్యాలీ

మహబూబాబాద్, టౌన్, మార్చి12, మేజర్ న్యూస్ (సూర్య):సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ అంగన్వాడీలను అవినీతి పరులుగా చిత్రీకరించేలా అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు పెట్టే ఆలోచన విరమించుకోని కుటుంబ సర్వే కోసం 5జీ డేటా టెక్నాలిజితో కూడిన ట్యాబ్ లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. టియస్ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పెట్టే ఆలోచనను విరమించుకోవాలని, ప్రభుత్వ స్కూళ్లతో సమానంగా ఒక పూట బడి, మే నెలంతా టీచర్స్ హెల్పర్స్ కి ఒకేసారి సెలవులు ఇవ్వాలని, హెల్పర్స్ కి పాత పద్ధతిలోనే ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, మరియు 24 రోజుల సమ్మె వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చౌక్ నుండి భారీ ర్యాలీగా బయలు దేరి కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.






అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షులు బెస్త సంపూర్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, యూనియన్ జిల్లా కార్యదర్శి ధార స్నేహబిందు మాట్లాడుతూ ఐసిడిఎస్ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడీల వేతనాలు, కనీస సౌకర్యాలు, హామీల గురించి ప్రస్తావించకుండా అంగన్వాడీలను అవినీతి పరులుగా చిత్రీకరించేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి, బయోమెట్రిక్ విధానాన్ని అమలులోకి తేవాలనడం 48 సంవత్సరాలుగా అంగన్వాడీలు చేస్తున్న సామాజిక శ్రమని అవమానించడేమనని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 24 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తన మేనిఫెస్టోలో అంగన్వాడీలకు ప్రకటించిన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం డి డబ్ల్యూ ఓ వరలక్ష్మికి సమస్యలతో కూడిన వినతిపత్రంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లను అందజేశారు. సిఐటియు, అంగన్వాడీ జిల్లా ప్రతినిధి బృందంతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా డీ డబ్ల్యూ ఓ మాట్లాడుతూ సర్వేకు ఫోన్లు సహకరించకపోతే ఆన్లైన్ పనికి వేతనాలకు లింక్ పెట్టబోమని తెలిపారు. ఫోన్లలో సిగ్నల్, స్టోరేజీ సహకరించకపోతే ట్యాబ్ లు ఇచ్చాక సర్వే చేయాలని చెప్పి ఫోన్లు వెనక్కి తీసుకోవాలని కోరడంతో నాయకులు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు గుగులోతు సరోజ, స్వరూప, తిరుపతమ్మ, మంగమ్మ, రఫియా, సంధ్యారాణి, శైలజ, జ్యోతి హెల్పర్ నాయకులు మౌనిక, మండల, సెక్టార్ లీడర్లలతో పాటు సిఐటియు జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, పోతుగంటి మల్లయ్య, వాసం దుర్గారావు, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల గొంతకైనా మన ఆడబిడ్డ కవితను ఆశీర్వదించండి

### డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



డోర్నకల్ మార్చ్ 12: మేజర్ న్యూస్ (సూర్య)పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా డోర్నకల్ నియోజకవర్గం డోర్నకల్ మండల మరియు డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం నేర్పి మన ఇంటి ఆడబిడ్డ కవితమ్మ ను గెలిపించాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కోరారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతు ఈ స్కాంమ్ లా???స్కాంగ్రెస్ ప్రభుత్వం లో కాల్వల్ల నీళ్ల ఇడువరు కరెంటు ఇయ్యరని వ్యవసాయం చేయడం దండగా అనే పరిస్థితి కి రైతులు రావడం ఖాయమని సంవత్సరానికి రెండు పంటలు పండించిన రైతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పంట పెట్టుబడి సాయం అందక అప్పులు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు.నీళ్ల సదుపాయాలు లేక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన గుణపాఠం చెప్పే తీరాలని మన ఆడబిడ్డ కవితను పార్లమెంట్ కి పంపే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని చేతులు జోడించి ప్రార్థించారుప్రజలు ఏమనుకున్నారో ,ఏమి మాయ జరిగిందో తెలియదు కాని,కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి కాంగ్రెస్ ను గెలిపించి కష్టాలను కొనితెచుకున్నారనిఈ పార్లమెంట్ ఎన్నికల్లో నా బిడ్డ కవితను భారీ మెజారిటీతో గెలిపించి డోర్నకల్ లో కాంగ్రెస్ పార్టీ కి స్థానం లేదని తెలిపాలని విజ్ఞప్తి చేశారు.

## గెలుపే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం

### బిజెపి మండల అధ్యక్షుడు

### చందు రాజు యాదవ్

### అమిత్ షా సభకు భారీగా తరలింపు



నెల్లికుదురు, మార్చి12మేజర్ న్యూస్(సూర్య): కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మోడీ నేతృత్వంలో గెలిపి లక్ష్యంగా కనిపిస్తామని బిజెపి మండల అధ్యక్షుడు చందు రాజు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే భూత్ అధ్యక్షుల సమావేశానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెలకుచి నాగయ్య శాస్త్రి తో కలిసి రాజు యాదవ్ మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే ఎంపీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి సత్తా చాటుతామని తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందించింద న్నారు. పేదల పక్షాన నిలబడ్డ బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితి పార్టీలు దోబూచులాడుతున్నాయని విమర్శించారు. ప్రపంచ దేశాలు మొత్తం మోడీ నేతృత్వంలో భారత్ వైపు ఎదురు చూస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మేప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్, జిల్లా కిసాన్ సెల్ నాయకులు పర్నె ప్రభాకర్ రెడ్డి, వద్ది భవాని ప్రసాద్,దుస్స యాకయ్య,సమ్మిరెడ్డి బొల్లపల్లి రఘు గౌడ్, చట్ల సంతోష్,పెరుమాండ్ల శివ సాయి గౌడ్, బాదావత్ సురేష్,గోధుమల హరికృష్ణ,పాల బిందెల మహేష్,తోట సురేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



## క్షతగాత్రులను పరామర్శించిన దొమ్మటి సాంబయ్య




పరకాల, మార్చి 12, సూర్య న్యూస్ : పరకాల పట్టణంలోని సిసి ఐ కాలనీకి చెందిన దినసరి కూలీలు పోచంపల్లి గ్రామానికి వెళ్లి వస్తుండగా చెన్నాపూర్ గ్రామ సమీపంలో వారి ఆటో ను టిప్పర్ డీ కొన్న సంఘటనలో 17 మంది మహిళలు తీవ్రంగా గాయ పడిన విషయం తెలిసిందే. మంగళవారం పిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య గాయపడిన బొచ్చు సాంబలక్ష్మీ, బొచ్చు కొమరమ్మ, బొచ్చు జయ , బొచ్చు పెద్ద లక్ష్మీలను పరామర్శించారు. అదేవి ధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నా యకుడు బొచ్చు చందర్‌ను పరామర్శించారు. ఆయన వెంట పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, ఒంటేరు సారయ్య , అనిల్, సదానందం గౌడ్, పసుల రమేష్, రఘుపతి గౌడ్, ఏకు రాజు, చిన్నా గోనాథ్,శ్రవణ్, ఒంటేరు రాంమూర్తి, బొమ్మకంటి చంద్రమౌళి,గూడెల్లిసదన్ కుమార్, దుబాసి వెంకటస్వామి, పసుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పథకం పనులను ఆకస్మికంగా తనిఖీ ఎంపిడిఓ



పరకాల, మార్చి 12, సూర్య న్యూస్ : పరకాల మండల పరిధిలోని మల్లక్కపేట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా జరుగుతున్న చెరువు పూడిక తీత పనులను మంగళవారం పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది అంజనేయులు, ఏపిఓ ఇందిరలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మస్టర్ ప్రకారం ఉన్నారా లేదా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నికల్ అసిస్టెంట్ చూపించిన కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు 272 చొప్పున వంద రోజులకు 27వేల 200 రూపాయలు వస్తాయని చెప్పారు. తక్కువ పని చేస్తే అనవసరంగా నష్టపోతారని వివరించారు. వంద రూపాయల పని చేస్తే 40 రూపాయల మెటీరియల్ పనుల మంజూరై గ్రామంలో అభివృద్ధి అవుతుందని జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పనికి వచ్చేలా చూడాలని అన్నారు. అనంతరం నర్సరీని తనిఖీ చేసి నర్సరీ లో కలుపు మొక్కలు తొలగించి పరిశుభ్రంగాఉంచడం పట్ల వాచర్ , కార్యదర్శిని అభినందించారు. ఇప్పటి వరకు మొలకెత్తిన బ్యాగులలో విత్తనాలు నాటాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి శైలజ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



### మగ్ధుంపురం ఎంపిటిసి చీకటి స్వరూప ఓదయ్య గౌడ్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మగ్ధుంపురం ఎంపిటిసి చీకటి స్వరూప ఓదయ్య గౌడ్ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేయడంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింద న్నారు. ఆరోగ్య పథకం కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం, రూ.500కే ఉచిత గ్యాస్ ఇవ్వడం కూడా జరిగిందని, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇల్లు లేని నిరుపేదలకు రూ. 5 లక్షల మంజూరు కూడా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామంలో ఉచిత కరెంటు బిల్లును ప్రారంభించినట్లు తెలిపారు. ఉచిత కరెంటు బిల్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందకుండా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మీరు చెల్లించవలసిన కరెంటు బిల్లు రసీదు,మీరు ఉపయోగిస్తున్న సెల్ నెంబర్, ప్రజా పాలనలో ఇచ్చినటువంటి దరఖాస్తు రసీదును మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కౌంటర్ లో ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి, మాజీ ఉపసర్పంచ్ చాందావత్ తిరుపతి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మ కట్టయ్య, కుండె లింగ స్వామి, గుడిపూడి రవీందర్ రావు, బండారు సాంబయ్య, అల్లి అశోక్, మామిడాల రమేష్, చాందా దావత్ బద్రు, చాందవత్ రాములు, సానపెల్లి నవీన్, హనుమకొండ మహేష్, గాదె శ్రీధర్, గాదె ప్రభాకర్, కోడూరి అశోక్, లైన్ ఇన్స్పెక్టర్ జోగారావు, బిల్ ఆపరేటర్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# పరకాలకు తీరని అన్యాయం చేసిన చల్లా ధర్మారెడ్డి

### సర్పంచులను అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్

### 10 సంవత్సరాలలో ఒకరికైనా డబుల్ బెడ్ ఇండ్లు కట్టించారా

### వంద రోజులు కాక ముందే 5 గ్యారంటీలను అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

### పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



పరకాల, మార్చి 12, సూర్య న్యూస్: పరకాలను అభివృద్ధి చేయకుండా తీరని అన్యాయం చేసిన వ్యక్తి ఎవరంటే మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. మంగళవారం పర కాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లోమాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని విమర్శించే స్థాయి చల్లా ధర్మారెడ్డికి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పాలని పార్టీ మారిన వారితో పా ర్టీకి నష్టం లేదని విమర్శిస్తున్న చల్లా ధర్మారెడ్డి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమైక్య వాద పార్టీలో పని చేసిన చల్లా ధర్మారెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరిన ధర్మారెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. పరకాల ప్రాంతంలో ఉండకూ



డదనే ఉద్దేశ్యంతో ప్రజలందరూ చల్లా ధర్మారెడ్డి ని ఓడించారని ఈ ప్రాంతంలో సంబంధం లేదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించారని చెప్పారు. ఏ పని చేసినా స్వార్థం కోసమే ప్రారంభించి నీ అనుచరులకు కట్టబెట్టిన ఘనత ఆయనకే దక్కుతుం దన్నారు. శ్రీనివాస కాలనీలో కాలనీ కన్నా 6 ఫీట్ల ఎత్తు సైడ్ డ్రైనే జీ కాలువను చూస్తేనే చల్లా చేసిన అభివృద్ధి కనబడుతుందని ఎద్దేవ చేశారు. వర్షాకాలంలో చల్లా ధర్మారెడ్డి చేసిన పని వల్ల కాలనీ నీళ్లలో మునిగి పోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్ళు, నిధులు ఇవ్వడం లేదని విమర్శిస్తున్న ధర్మారెడ్డి కమిషన్ కోసం కక్కుర్తి పడి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాణ్యత లేని కాళేశ్వరం ప్రాజెక్ట్ ను నిర్మించి ప్రజల అస్తిని కొల్లగొట్టారని నీళ్ల ను సముద్రం పాలు చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయ లేదని విమర్శిస్తున్న ధర్మారెడ్డి వంద రోజులు కాక ముందే ఐదు గ్యారంటీలు అమలు చేసిన సంక్షేమ పథకాల కనబడక పోవడం సిగ్గు చేటు అన్నారు. చల్లా ధర్మారెడ్డి 10 సంవత్సరాల కాలంలో ఒకరి కైనా డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చారా అని ప్రశ్నించారు. సర్పంచ్ లను అప్పుల పాలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలువదని చెప్పు తున్న బీఆర్ఎస్ నుండి పోటీ చేయాలంటే ఎవరు రావడం లేదని ఎద్దేవ చేశారు. ధర్మారెడ్డి బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికలలో బీఆర్ ఎస్ పార్టీకి ఒక డిపాజిట్ కూడా రాదని చెప్పారు. సామాన్య ప్రజలకు న్యాయం చేసే వ్యక్తి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అని నర్సంపేట ఎంతో అభివృద్ధి చేశాడని ఇక నుండి పరకాల కూడా ఎంతో అభివృద్ధి చేస్తాడని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యో గుల కు ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకోమని మొలుగూరి బిక్షపతి అన్నారు. సమావేశం లో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, ఏకు రాజు, నల్లెల అనిల్, మార్క రఘు పతి, పావుశెట్టి వెంకటేశ్వర్లు, కొలుగూరి రాజేశ్వర్ రావు, కొడపాక కర్ణాకర్, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, పల్లెబోయిన శ్రీనివాస్, గూడెం కృష్ణ మూర్తి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి




### హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 12, మేజర్ న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరూ పీఎం విశ్వకర్మన యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధిని సాధించాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కా న్ఫరెన్స్ హాల్‌లో పీఎంవిశ్వకర్మ యోజన పథకంపై వివిధ చేతి వృత్తులు, హస్త కళాకా రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అడి షనల్ కలెక్టర్ రాధిక గుప్తా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ వివిధ చేతి వృత్తిదారులకు,హస్త కళాకారులు ఆర్థికంగా ఎదగడానికి విశ్వకర్మ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. నైపుణ్యాలను మరింత మెరుగు పర్చుకొని విశ్వకర్మ పథకంతో ఆర్థికంగా ఎదిగేందుకు దోహద పడుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం . హరిప్రసాద్ మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ యోజన పథకంతో 18 రకాల చేతి వృత్తులు, హస్త కళాకారులు అనగా వడ్రంగి , స్వర్ణకార, కమ్మరి , కుమ్మరి , మేదర , రజక, నాయి బ్రాహ్మణ , పూలమాలలు తయారు చేసే వారు , తాపీ మేస్త్రీలు తదితరులు ప్రయోజనం పొందవచ్చునన్నారు. విశ్వకర్మ యోజన పథకం ద్వారా లబ్దిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయల రుణ సహాయాన్ని పొంద వచ్చునని ఈ పథకం ద్వారా ఎదగాలని కోరారు. కార్య క్రమంలో ఎంఎస్ఎంఈ అధికారి శివరాం ప్రసాద్, ఎల్డీఎం శ్రీనివాస్, మెప్మా పీడి భద్రు నాయక్, బీసి వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, డిపిఓ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.





### కరాటే సాధన వల్ల స్వీయ రక్షణ పెంపొందుతుంది

### ఎస్ఐ గండ్రాతి సతీష్

నరసింహుల పేట మార్చి 12 సూర్య మేజర్ న్యూస్. కరాటే సాధన వల్ల స్వీయరక్షణ పెంపొందుతుంది ఎస్ ఐ గండ్రాతి సతీష్. మంగళవారం కస్తూర్బా విశ్వవిద్యాలయంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది కరాటే విద్యార్థునులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆరంజ్ బెల్ట్, బ్లూ బెల్ట్ , బ్రౌన్ బెల్ట్ కేటగిరీలో సర్టిఫికెట్లు సాధించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జామినర్ గా డబ్ల్యూ ఎఫ్ ఎస్ కే ఓ కరాటే రాష్ట్ర అధ్యక్షుడు ఊరుగొండ చంద్రశేఖర్ పరీక్ష నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సర్టిఫికెట్లు అందజేశారు.ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై సతీష్ మాట్లాడుతూ కరాటే తో బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని, సొంత రక్షణ పెంపొందింపజేస్తుందన్నారు. ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో బాలి కలకూ కరాటే ఎంతో ఉపయోగపడుతుందని సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాల నుంచి రక్షణ గా కరాటే అవసరమన్నారు. పాఠశాల స్థాయి నుంచి కరాటే శిక్షణ ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు.కరాటే విద్యార్థులు చేసిన విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అదికారిణీ మార్త స్వప్న ,తెలంగాణ కరాటే అసోసియేషన్ ఫిజికల్ డైరెక్టర్ మాస్టర్ సోమ శ్రీధర్,పలువురు పాల్గొన్నారు.

# మూనాళ్ళ ముచ్చటగా కాటారం సిసి రోడ్ల నిర్మాణం

### నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు

### తూతు మంత్రంగా పనుల నిర్వహణ


### దుర్వినియోగమైన ప్రజాధనం... దుద్దిళ్ల ఆశలకు తూట్లు

### పట్టించుకోని అధికార యంత్రాంగం

కాటారం, మార్చ్ 12, మేజర్ సూర్య న్యూస్: మంథని నియోజకవర్గంలో నీ కాటారం మండలాన్ని మోడల్ మండలం గా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కొన్ని కోట్ల నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారు. మండలంలోని గ్రామాలలో సిసి రోడ్లు, బీట్ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టారు. కానీ కొంతమంది కాంట్రాక్టర్లు వారు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టడంతో మూనాళ్ళ ముచ్చటగా మిగిలిపోతున్నాయి.. ఏటా ఆర్థిక సంవత్సరం ముగిసే కొద్ది రోజుల ముందు హడావుడిగా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి మొక్కుబడిగా అధికారులు పనులు చేపిస్తున్నారు. ఉదాహరణకు చెప్పుకోవాలనుకుంటే మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న శ్రీపాద కాలనీలో గత కొన్ని రోజుల ముందు రు.50 లక్షలలో వేసిన సిసి రోడ్లు, తాసిల్దార్ కార్యాలయానికి వేసిన సిసి రోడ్డు సంవత్సరం కాకముందే పగుళ్లు తేలాయి. అధికారులు ప్రతిరోజు తిరిగే రహదారులు ఇలా ఉంటే గ్రామాలలో చాలా చోట్ల సిసి రోడ్లు ఒకటి రెండు సంవత్సరాల లో పూర్తిగా నామరూపాలు లేకుండా పోతున్నాయి. ఇవి దాదాపు 10 నుంచి 15 సంవత్సరాలు మన్నికగా ఉండాలి. నాసిరకం పనులకు నిదర్శనంగా కేవలం నెలలు, సంవత్సరం లోపే ధ్వంసం అవుతున్నాయి. నాసిరకం పనులకే పెద్ద పీట వేయడంతో పగుళ్ల తేలి గుంతలమయం అవుతున్నాయి. మండలంలో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను సంబంధిత కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా పనిచేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో మాదిరిగానే ఈ సిసి రోడ్ల నిర్మాణం నాణ్యత లేకపోవడంతో మూడు నల్ల ముచ్చటగానే అంటూ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరిగేటప్పుడు అధికారుల పర్యవేక్షణ లోపం తో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించకుండా రోడ్ల నిర్మాణాలు చేపట్టిన... అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం పట్ల ప్రజల నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కాటారం ప్రాంతాన్ని మోడల్ ప్రాంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కోట్ల రూపాయలను మంజూరు చేస్తుంటే పనులు దక్కించుకున్న సంబంధిత కాంట్రాక్టర్లు తమ జేబులను నింపుకుంటూ నాణ్యతకు తిలోదాకాలు ఇస్తున్నారని ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

దీంతో మంత్రి దుద్దిళ్ల ఆశయాలకు కాంట్రాక్టర్లు తూట్లు పొడుస్తున్నడమే కాకుండా ఇష్టానుసారంగా పనులు నిర్వహిస్తూ కోట్ల నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. ఈ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లేని మెటీరియల్ వాడడం వల్ల రోడ్లన్నీ వర్షాకాలం వచ్చిందంటే పాడైపోతున్నాయి. దీంతో కొద్దిరోజులకే పగుళ్లు ఏర్పడి గుంతలమయమై వాహన చోదకులు, ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం లేకపోలేదు. నాణ్యత ప్రమాణాలకు తిలోదకాలు ఇస్తూ.. నాసిరకం సిసి రోడ్లను నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్లపై సంబంధిత ఉన్నత అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.





## రాజకీయ అనుబంధ మీడియా సంస్థలకు

# ప్రభుత్వ అడ్వర్ టైజ్ మెంట్లు నిషేధించాలి

### టీఎస్ జెయు డిమాండ్

### రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు

### మెరుగు చంద్రమోహన్, తోకల అనిల్ కుమార్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 12 మేజర్ న్యూస్: తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళ వారం హైదరాబాద్ ఆర్టీసీ చౌరస్తాలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా (ఎన్ యుజెఐ) ఉపాధ్యక్షులు నారగౌని పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా తోకల అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శిగా కొమ్మల వాసు కుమార్, కోశాధికారిగా పాపని నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ కు అనుబంధంగా ఇందిరాగాంధీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అదే విధంగా ఇప్పటి వరకు ఉన్న 18 జిల్లా కార్యవర్గాలకు తోడు మిగిలిన 15 జిల్లాలలో మహాసభలు నిర్వహించి కమిటీలను ఎన్నుకోవాలని తీర్మానించారు. అదే విధంగా జిల్లా మహాసభల అనంతరం రాష్ట్ర మహాసభ నిర్వహించి పూర్తిస్థాయి కార్యవర్గ రాష్ట్ర కార్యవర్గాన్ని



ఎన్నుకోవాలని తీర్మానించారు. వివిధ రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉన్న మీడియా సంస్థలకు ప్రభుత్వపరంగా ప్రకటనలు ఇవ్వవద్దని తీర్మానించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు రాష్ట్ర కార్యవర్గం చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర కార్యవర్గం అభినందించింది. గత దశాబ్ద కాలంగా గత ప్రభుత్వ ఎలాంటి సహకారానికి నోచుకోని తెలంగాణలోని స్థానిక పత్రికలకు ఏం ప్యానల్ మెంట్ కల్పించడంతోపాటు అడ్వర్ టైజ్ మెంట్లు విడుదల చేయాలని తీర్మానించారు.

## అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న దంపతులు



మహబూబాబాద్, టౌన్, మార్చి12, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు కమలా నగర్ లయన్స్ క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం రజిత దంపతులకు 24వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి పలువురు మాట్లాడుతూ ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని సమాజంలో సామాజిక సేవ కార్యక్రమాలును మరెన్నో నిర్వహించాలని, యువత మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు ఘణపురపు అంజయ్య సుభాషిణి దంపతులు, అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కామ సంజీవ రావు, మాచర్ల రమేష్, పాలబిందెల మల్లయ్య, సిపిఐ సహాయ కార్యదర్శి కామ్రేడ్ నల్లు సుధాకర్ రెడ్డి, బండారు రమణ, ఎకనామిక్స్ లెక్చరర్ బొడ్డుపల్లి శ్రీనివాస్, న్యాయవాది వడ్లకొండ సుభాష్, తులసి గిఫ్ట్ సెంటర్ యజమాని పరంధామయ్య, అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ ఇనుగుర్తి సుధాకర్, బిఎస్ఎన్ఎల్ టెలికమ్ బోర్డు సభ్యులు పొన్నాల యుగేందర్, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అంబాల శివకుమార్, మా అసోసియేషన్ కార్యదర్శి బిఆర్ఎస్ యూత్ నాయకులు మందుల రఘు, లక్ష్మయ్య, కాంపాటి ఉప్పలయ్య, జనం సాక్షి రిపోర్టర్ బండి మధు, నీలికుర్తి శ్రీనివాస్ రెడ్డి, మెడికల్ రవి అనంతరం ఆదర్శ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి వారి పెళ్లి రోజును ఘనంగా నిర్వహించారు.



## పెద్దగుట్ట మైనింగ్ పనులను పరిశీలించిన మైనింగ్ అధికారులు

### లీజు అగ్రిమెంట్ రెవెన్యూ రికార్డుల పరిశీలన

### అవకతవకలకు పాల్పడినట్లైతే కఠిన చర్యలు తప్పవు

### మైనింగ్ అధికారి ఏడి రవీందర్

రాయపర్తి మార్చి 12 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కేశవాపురం కొలనుపల్లి ఆరెగూడెం గ్రామాల శివారులో ఉన్న పెద్దగుట్టలో జరుగుతున్న మైనింగ్ పనులను మంగళవారం మైనింగ్ అధికారులు పరిశీలించారు ఈ సందర్భంగా మైనింగ్ అధికారి ఏడి రవీందర్ మాట్లాడుతూ గుట్టపై జరుగుతున్న సర్వేనెంబర్ 132. 135 లలో ఐదు హెక్టార్లు ప్రభుత్వ భూమి 2018లో లీజుకు తీసుకున్నట్లు గుర్తించామన్నారు ఇట్టి భూమిలో మైనింగ్ చేపడుతున్న క్రమంలో గ్రామస్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వచ్చిన వినతుల మేరకు మైనింగ్ పనులను పరిశీలిస్తున్నట్లు వారు తెలిపారు మైనింగ్ వివరాలు రెవెన్యూ రికార్డులను పరిశీలించామని ఇట్టి నివేదికను జిల్లా కలెక్టర్ గారికి అందజేయనున్నట్లు వారు తెలిపారు మైనింగ్ పనులలో ఎలాంటి



అవకతవకలకు పాల్పడినట్లు అయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఆయన వెంట కాలుష్య నియంత్రణ మండలి ఏఈ సుభాష్ తాసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ ఆర్ ఐ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికలను
# కట్టుదిట్టంగా నిర్వహించాలి





## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

మహబూబాబాద్, టౌన్, మార్చి12, మేజర్ న్యూస్ (సూర్య): ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాల నిర్వహణఅర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ పకడ్బందీగా ఓటరు జాబితా సవరణ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిభారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రాబోయే పార్లమెంటు ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హౌస్ ఆఫ్ పార్లమెంట్ కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్ల పై హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో , డేవిడ్, అర్.డి. ఓ లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యూల్ ను భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని, ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి చెకింగ్ నివేదికల సమర్పించాలని, 85 సంవత్సరాల పై వయస్సు గల ఓటర్ల పోలింగ్ పాల్గొనే ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసే పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాల కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఉన్న ప్రింటింగ్ ప్రెస్ ల పై పూర్తిస్థాయి కంట్రోల్ ఉండాలని, ఎన్నికల ప్రచారాన్ని వ్యక్తం ప్రచురించే ప్రతి ఫ్లెక్సీ కరపత్రాలు ముందస్తుగా మన అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ పై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వార్తలను నిరంతరం పరిశీలించాలని, సామాజిక మాధ్యమాలలో వచ్చే అపోహలను ఏర్పాటు కప్పుల నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను సకాలంలో తప్పులు లేకుండా నమోదు చేసి సమర్పించాలని ఆయన అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ టర్న్ ఔట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలోని ప్రముఖులను గుర్తించి వారిచే ఓటు ప్రాముఖ్యత పై అవగాహన వీడియోలు రూపొందించాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాలో ప్రచారం కల్పించాలని అన్నారు.ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల కమిషన్ మార్గదర్శకల్ల ప్రకారం త్వరగా పరిష్కరించాలని సూచించారు. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల నూతన ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. దివ్యాంగులు ,మహిళలు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్లు, పి.వి.టి.జి (పర్టికులర్ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్) సభ్యులందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆయన కలెక్టర్లకు సూచించారు. పోలింగ్ కేంద్రాల లోకేషన్ , పేరు మార్పుల పై అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని , ఓటర్ల సంఖ్య ప్రకారం అవసరమైన మేర అదనపు ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు , ఆక్సిలరీ పరిధిలో ఓటు వేసే ఓటర్లకు ఆహ్వాన పత్రికలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ లో భాగంగా మరణించిన వ్యక్తుల , ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించాలని అన్నారు. ఓటరు జాబితాలో వచ్చే మార్పుల పై ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారం అందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినట్స్ కాపీలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటర్ కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ₹జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజనల్ అధికారులు మహబూబాబాద్, తొర్రూర్, అలివేలు, నరసింహారావు, డి ఆర్ డి ఓ పురుషోత్తం, సిపిఓ సుబ్బారావు, డిప్యూటీ సీఈవో నర్మద, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు,

## నివాళులు అర్పించిన మోకుదెబ్బ నాయకులు



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని గురిజాలలో మర్ధ పెద్ద సాంబయ్య గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి మరణించారు.మంగళవారం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, నాయకులు సాంబయ్య గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుమారుడు సతీష్ గౌడ్ ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జనగాం మల్లికార్జున్ గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, మంచిక రాజు గౌడ్,మద్దెల సాంబయ్య గౌడ్,మర్ధ సతీష్ గౌడ్,మర్ధ గణేష్ గౌడ్, మంచిక దేవేందర్ గౌడ్, మర్ధ రవి గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సిరెడ్డికి డాక్టరేట్

### సత్కారించిన గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం

సీరోల్ మార్చ్ 12: మేజర్ న్యూస్ (సూర్య): కాంపెల్లి పాఠశాల పూర్వ విద్యార్థి,ప్రస్తుత ఉపాధ్యాయుడు, విద్యావంతుడు,వరంగల్ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఆంగ్ల అధ్యాపకులు నర్సిరెడ్డి చైతన్య యూనివర్సిటీ లో "phythogical inter pretation in Indian life"(ఫైథాజికల్ ఇంటర్ ప్రిటేషన్ ఇన్ ఇండియన్ లైఫ్ అనే వ్యాసం పై కజ్రి(పి.హెచ్.డి) డాక్టరేట్ పొందినందుకు కాంపెల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం,గ్రామ పెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ, ఉపాధ్యాయులు బిక్షం,వెంకన్న, శంకర్ ,విష్ణు, కృష్ణ, చైతన్య, బాలరాజు, గ్రామపెద్దలు తోట.రమేష్, పెద్ది.వెంకన్న, అర్జున్ చౌహన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన బత్తుల శ్రీనివాస్ యాదవ్



డోర్నకల్ మార్చ్ 12: మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బొడ్రాయి తండా గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తేజావతు వెంకన్న గారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పది లక్షల వ్యయంతో కేటాయించిన సిసి రోడ్డు శంకుస్థాపను ముఖ్య అతిథిగా పాల్గొని పనులను ప్రారంభించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్.ఈ సందర్భంగా బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని,అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ గారి సహాయ సహకారాలు అందిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంగోతు వెంకన్న,గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు రమేష్,గ్రామ నాయకులు దేవ-సంపూర్ణ ,రాంచందర్,దాసు, బాసు, జవహర్లాల్ ,బిక్షం,పద్మ, నర్సింహ, జేత్రం,శ్రీను, రామ్మూర్తి,రవీందర్, తేజ్య,జామ్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.